01ATP28F_01ATP28F.qxd 28-01-2024 PM 11:08 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 29 జనవరి 2024 పేజీలు : 04

# టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ఘనంగా వీడ్కోలు

- ఉదయం 10.30 గంటలకు హెలిక్యాప్టర్ ద్వారా కానపర్తిపాడుకు పయనం
- స్థానిక నాయకులను అధినేతకు పరిచయం చేసిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్
- చంద్రబాబును కలిసిన మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు



స్థానిక నాయకులను అధినేత చంద్రబాబుకు పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా వీడ్కోలు పలికారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంటు నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న 'రా కదలిరా' బహిరంగ సభ శనివారం సాయంత్రం ఉరవకొండలో జరుగగా చంద్రబాబునాయుడు హాజరై సభ అనంతరం రాత్రి ఇక్కడే బస చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆదివారం ఉదయం ఆయన తాను బసచేసిన వేదికవద్ద ఏర్పాటు చేసిన క్యార్‌వ్యాన్ నుండి 10 గంటల సమయంలో బయటకురాగా ఆయనకోసం అప్పటికే అక్కడ వేచివున్న స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్‌తోపాటు మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే బి.కె.పార్థసారధి, ఇంచార్జులు బండారు శ్రావణిశ్రీ, ఉమామహేశ్వరనాయుడు ఇతర నాయకులను పలుకరించారు. ఈ సందర్భంగా అధినేతను కలవడానికి నియోజకవర్గం నుండి పెద్దఎత్తున తరలివచ్చిన ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులను ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చంద్రబాబుకు పరిచయం చేయగా వారు ఆయనతో ఫోటోలు దిగారు. అనంతరం ఆయన బస చేసిన విడిదికి సమీపంలో హెలిప్యాడ్‌వద్దకు అభిమానులకు అభివాదం చేస్తూ చేరుకొని ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో నెల్లూరు జిల్లా కానపర్తిపాడుకు 10.30 గంటల సమయంలో బయలుదేరి వెళ్లారు. అంతకుముందు అంగన్‌వాడీలు, సీపీఎస్ ఉద్యోగులు చంద్రబాబును కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని, సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు అయ్యేలా చూడాలని వినతిపత్రాలు అందించారు.



చంద్రబాబు బస చేసిన వేదికవద్ద మాట్లాడుకొంటున్న మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు

**రా కదలిరా సభ విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు**

శనివారం ఉరవకొండలో జరిగిన, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న రా కదలిరా సభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేసిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబుకు వీడ్కోలు పలికిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. సమావేశం విజయవంతం కావడానికి కృషి చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్_లు, అభిమానులకు హృదయపూర్వక నమ స్కారాలు తెలిపారు. రా కదలిరా సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఇంత పెద్ద గ్రౌండ్ నిండి జనం రోడ్డుపైకి వెళ్లే స్థాయిలో జరిగిందంటే అందుకు పార్టీ కుటుంబ సభ్యులే కారణమన్నారు. ప్రజలు టీడీపీపై గల నమ్మకాన్ని మరోమారు చాటిచెప్పారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఏంచేసింది నేటి వైసీపీ ప్రభుత్వం ఎం చేసిందో బేరీజు వేసుకొని ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారన్నారు. వచ్చిన ప్రజలు తెలుగుదేశం పార్టీ మీద బాధ్యతను మరింత పెంచారన్నారు. మీ మీద నమ్మకముంది మిమ్మల్ని గెలిపిస్తున్నామని ప్రజలు సంకేతాలిచ్చారన్నారు. ఇంతపెద్ద సమావేశంలో చంద్రబాబును కలవాలని వచ్చి కలవలే కపోయినవారు ఉన్నారని వారు దయచేసి పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో అధినేతకు ప్రతి నిమిషం విలువైనదని అందుకే వ్యక్తిగతంగా కలవలేకపోయారని రాబోయే కాలంలో ప్రభుత్వం వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన్ను కలుద్దామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ, జనసేన నాయకులు, క్షేత్రస్థాయిలో కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మంత్రికి చుక్కెదురు

- తాగునీరు, రోడ్లు లేవని మంత్రిని నిలదీసిన వైసీపీ శ్రేణులు, మహిళలు
- 5 నిమిషాలు కూడా మా సమస్య వినలేని నాయకులు మాకెందుకు
- సమస్యలు పరిష్కరించకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం



మంత్రిని నిలదీస్తున్న మహిళలు, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు

**పెనుకొండ, జనవరి 28 ప్రభాతవార్త**

పెనుకొండ నియోజకవర్గం నూతన సమన్వయకర్తగా నియమించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ చేపట్టిన ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో చుక్కెదురైంది. ఆదివారం పెనుకొండ మండలం మునిమడుగు పంచాయితీ మోటువారిపల్లి గ్రామంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగు నీటి సమస్య రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని వైసీపీకి చెందిన కార్యకర్త లు, నాయకులు,మహిళలు మంత్రిని నిలదీశారు. కనీసం ప్రజల సమస్యలు విని వారికి సమాధానం ఇవ్వాల్సిన మంత్రి వారితో మాట్లాడకు ండా కారు ఎక్కి వెళ్లిపోయారు. అనంతరం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీడి యాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేస్తారని గెలిచిన తర్వాత మా గ్రామాల వైపు కన్నెత్తి చూడరు అని మండి పడ్డారు. తెలుగు దేశం హ యాంలో అప్పటి ఎమ్మెల్యే బికె.పార్థసారధి శంకుస్థాపన చేసిన శిలాఫలకాలతో పరిమితమయ్యాయని విమర్శించారు. అనంతరం వైఎస్ ఆర్‌సిపి అధికారం చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ సైతం గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చి మా గ్రామంలో వైపు కన్నెత్తి చూడలేదని వారు ధ్వజమెత్తారు. 5 నిమిషాలు మా సమస్య వినలేని నాయకులు మాకెందుకు అని ప్రశ్నించారు. మా గ్రామ సమస్యలు పరిష్కరించుకుంటే వచ్చే ఎన్నికలు బహిష్కరిస్తామని ఘాటు వ్యాఖ్యానించారు. ఇలాంటి నేతలను చూసి ఎలా ఓటు వేయాలని అన్నారు. మా గ్రామాల అభివృద్ధి చేసే నాయకుడే మా గ్రామానికి రావాలని వారు పేర్కొన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను అడ్డుకున్న వారంతా అధికార పార్టీకి చెందిన నాయకులే కావడం చర్చనీయాంశమైంది.






# జగనన్నది మాట తప్పని నైజం

- వైఎస్సార్ ఆసరాతో అక్క చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు.
- వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి. జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ.





మహిళాలకు వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేస్తున్న దృశ్యం,సమావేశానికి హాజరైన డ్వాక్రా మహిళాలు.

**అనంతపురం రూరల్,జనవరి 28 ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.జగన్‌మోహన్‌రెడ్డి మాటతప్పని మడమ తిప్పని నైజమని వైఎస్సార్ ఆసరాతో పాటుసున్నావడ్డీ, చేయూత, కళ్యాణ మస్తు, షాదీతోఫా తోపాటు మహిళా సాధికారత కోసం అమ్మఒడి,విద్యాదీవెన,వసతి దీవెన లాంటీ పథకాల నిధులనునేరుగా అక్కచెల్లెమ్మల ఖాథాలలో జమ చేయడంతో ఈ వైఎస్సార్ ఆసరాతో అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మపేర్కొన్నారు. ఆదివారం అనంత రూరల్‌మండలం ఆకుతోటపల్లి, ఉప్పరపల్లి,కందుకూరు,పూలకుంట, చియ్యేడు, మన్నీల, ఇటుకలపల్లి గ్రామ సచివాలయాలోని వైఎస్సార్ ఆసరా పథకం కింద డ్వాక్రా మహిళ లబ్దిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హజరైయ్యారు.63 సంఘాలకు 630 మంది సభ్యులకు రూ.39 లక్షల 12వేల 471 నాలుగొవ విడతలో మంజూరు చేయడంతో ఆ చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మండల నాయకులతో కలసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీల తోపాటు ఇవ్వని హామీలను నెరవేర్చిన గొప్ప వ్యక్తి జగనన్నఅన్నారు. సంక్షేమ పథకాల పేరుతో 56 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 2.58 లక్షల కోట్లు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో సిఎం జగన్‌మోహన్‌రెడడ్డి జమచేయడం జరిగిందన్నారు.గతంలో నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాల మహి ళాలను మోసం చేయడం జరిగిందన్నారు. రాప్తాడులో గతంలో ఉన్న పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదని కాని నేను అలాకాదాని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళా సాధికారతను చేసి చూపించా రన్నారు.మహిళా శక్తి అండగా ఉంటే సీఎం జగన్‌ను ఏ శక్తులు ఏమి చేయలేవన్నారు. జగనన్న హయంలో నియోజకవర్గాంలో 17 వేల ఇల్లు మంజూరు అయ్యాయని మరో 11 వేల ఇళ్ల మంజూరు కావడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో సంక్షేమ సథకాలకే ఇప్పటీదాకా రూ.3వేల కోట్లు ఖర్చు చేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇంటీపట్టాలు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాల ద్వారా ఆస్తులు ఇచ్చి వారి అప్పులు తీర్చడం జరుగుతుందన్నారు.ఏనాడు రాష్ట్రానికి మంచి చేయాని నాయకులంతా ఏకమవుతు న్నారన్నారు. అదే విధంగా చచ్చిపోన ముసలి పాములను లేపుకుంటూ వస్తు షర్మిల చంద్రబాబును జాకీ పెట్టీ లేపుతున్నారని విమర్శించారు.జగన్ 2.53 లక్షల కోట్ల నేరుగా జనాల ఖాతాల్లోకి జమ చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఒడిస్తే పొరపాటున బాబు అధికారంలోకి వస్తే ఇంత మంచి చేసిన ఓడించారంటే ఈ జనాలకు ఎంత చేసినా ఉపయోగం లేదని భావించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి జనం గుండెల్లో దేవడవుతాడనే ఆసూయతో ఆయనను రాజకీయంగా దెబ్బ తీసేందుకు రాష్ట్రాన్నినాసనం చేసేందుకు పార్టీలు జత కట్టీ వస్తున్నయని ప్రజలు ఆలోచించాల న్నారు.రాప్తాడు నియోజకవర్గ ప్రాంత అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న తనను మరోమారు ఆశార్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.పుల్లయ్య,ఎంపిపి వరలక్ష్మి, వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి,జెడ్పీటిసి చంద్రకుమార్, మండల కన్వీనర్ గోవిందరెడ్డి,సర్పంచులు సావిత్రి శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, గురుప్రసాద్,ప్రశాంత్‌కుమార్, గార్లదిన్నెకృష్ణయ్య, ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి,సునీల్‌దత్తారెడ్డి, రాగేరెవతిపెద్దప్ప, మారెప్ప, మండల స్థాయిఅధికారులు,పంచాయితీ కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, రమాదేవి, నరసింహారెడ్డి,మల్లికార్జునరెడ్డి, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# ఏపి ప్రజల హక్కుల కోసం పోరాడడానికి వచ్చా

- బాబు, జగన్, పవన్ ఒక్కటే అని ప్రజలు గుర్తించాలి - కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి







సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిలరెడ్డి, రఘువీరారెడ్డి, శైలజానాథ్

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 28 ప్రభాతవార్త**

రాష్ట్ర విభజన జరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాడడానికి కాంగ్రెస్ పార్టీలో చేరి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చానని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏపి పర్యటనలో భాగంగా కార్యకర్తల సమావేశం నిర్వహిస్తూ ఆదివారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘువీరారెడ్డి, జెడి శీలం, గిడుగు రుద్రరాజు, సాకే శైలజనాథ్‌లతో కలిసి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం లలిత కళాపరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిగతా 4 లో...

# ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన వారికే మద్దతు

- మాజీ రాజ్య సభ సభ్యులు టిజి.వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న టిజి.వెంకటేష్

**అనంతపురం సిటీ, జనవరి 28 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఆర్య వైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీలకు ఆరర్య వైశ్యులంతా మద్దతుగా నిలుస్తారని ఆర్య వైశ్య సంఘం నేత, మాజీ రాజ్య సభ సభ్యులు టి.వి.వెంకటేష్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథులుగా మాజీ రాజ్య సభ సభ్యులు టి.జి.వెంకటేష్ సీనియర్ నాయకులు పోతుల సురేష్, ఆర్యవైశ్య మహా సభ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహా సభ పొలిటికల్ చైర్మన్ కోటా సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీతో వారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్య సభ సభ్యులు టిజి.వెంకటేష్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు సేవా తత్పరులు అన్నారు. ఏ కార్యక్రమానికైనా తమవంతు సాయం చేసి ఉదారంగా నిలుస్తారన్నారు. ఆర్యవైశ్య సభ్యుల అభ్యున్నతి కోసం గతంలో ప్రభుత్వాలతోపోరాడి రూ.100 కోట్ల నిధులను విడుదల చేయించుకున్నామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఆర్య వైశ్యులకు ఆర్థిక చేయూతగా నిలిచేందుకై ఆ నిధులను వెచ్చించామన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 1000 కోట్లు ఇస్తామని చెప్పి వాటిని విస్మరించిందని, కనీసం గతంలో మాదిరి 100 కోట్లు అయినా కేటాయించాలన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు ఆర్య వైశ్యులకు ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా అవకాశం కల్పించాలని టికెట్లు ఇచ్చిన వారిని గెలిపించుకునే బాధ్యత తాము తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# బిసిలను ఇబ్బందిపెట్టిన ఏ ఒక్కరిని వదిలేది లేదు

- ఈ ఐదేళ్ల కాలంలో బిసిలపై అనేక దాడులు జరిగాయి
- కొందరు పోలీసులు, అధికారులు లంచావతారులుగా మారారు
- బిసిలకు ఒక్క రుణమైనా ఈ ఐదేళ్లలో ఇచ్చారా..
- బిసిలకు ప్రాధాన్యం ఇచ్చింది.. ఇచ్చేది తెలుగుదేశం పార్టీ మాత్రమే
- జయహో బిసి సభలో మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత

**రామగిరి, జనవరి 28 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గంలో బిసిలను ఇబబ ంది పెట్టిన ఏ ఒక్కరిని వదిలేది లేదని మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరించారు. రామగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బిసి సభ అట్టహాసంగా సాగింది. బిసి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు రంగయ్య ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా రామగిరి మండల కేంద్రానికి వచ్చినపరిటాల సునీతకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వందల మంది టిడిపి శ్రేణులు తెలుగుదేశం జెండాలు పట్టుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు. దీంతో రామగిరి మండల కేంద్రం మొత్తం పసుపుమయంగా మారింది. ఈసందర్భంగా నిర్వహించిన బిసి జయహో సభలో మాజీ మంత్రి పరిటాలసునీత మాట్లాడుతూ.. బిసిల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వా ఖ్యానించారు. ఆరోజు బడుగు బలహీన వర్గాలకు ఎదురవుతున్న అవమానాలను చూసి మిగతా 4 లో...

# నిరంతర ప్రజా ఆందోళనకారుడు కామ్రేడ్ పెద్దన్న

- సామాజిక సమానత్వం, వర్గ విప్లవం కోసం పాటుపడదాం..
- కామ్రేడ్ సి.పెద్దన్న సంస్మరణ సభలో వక్తలు వెల్లడి



కామ్రేడ్ పెద్దన్న సంస్మరణ సభలో మాట్లాడుతున్న వక్తలు

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో**

పీడిత ప్రజల నాయకుడు, సిపిఐ (ఎంఎల్)రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎ ఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సి.పెద్దన్న సంస్మరణ సభ సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలోని రజక నగర్‌లో జరిగింది. సభకు ముందు రజక నగర్‌లో తాత్కాలికంగా నిర్మించిన స్తూపం దగ్గర వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సిపిఐ(ఎంఎల్) పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, నాయకులు, ప్రజలు నివాళులు అర్పించారు. అనంతరం కమ్యూనిటీ హాలులో జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) కేంద్ర నాయకులు, రాష్ట్ర నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ కాలనీల ప్రజలు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు నివాళులు అర్పించారు. సభకు అధ్యక్షత వహించిన సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు ఎస్.ఝాన్సీ ప్రసంగిస్తూ మార్క్సిజాన్ని తాత్విక దృక్పథంగా స్వీకరించిన క ఆమ్రేడ్ పెద్దన్న పార్టీ చైతన్యంతో పిడిత ప్రజా ఉద్యమ నాయకుడుగా ఎదిగిన తీరును వివరించారు. పెద్దన్నతో వున్న జ్ఞాపకాలను, అనుభవాలను, పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ ఈ సభను నిర్వహించుకుంటున్నా మన్నారు. పెత్తందార్ల ఆగడాలకు, దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజలను సమీకరించి చైతన్యాన్ని అందించి, సంఘటితపరచిన తీరును వివరించారు. సిపిఐ (ఎంఎల్) కేంద్ర నాయకులు గుర్రం విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. కామ్రేడ్ పెద్దన్న పిడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ఈ వ్యవస్థ మార్పు కోసం క మ్యునిస్టుగా బాధితుల, పిడితుల ఆర్తికి గొంతు కనిచ్చి తన ప్రయాణాన్ని సాగించిన వారు కామ్రేడ్ పెద్దన్న అన్నారు. పెద్దన్న వదిలిపెట్టి పోయిన సామాజిక సమానత్వం, వర్గ విప్లవం కోస ం కృషి సాగించినప్పుడే ఆయనకు మనం నిజమైన నివాళి అర్పించిన వారమవుతామన్నారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎ స్ఎం బాషా మాట్లాడుతూ.. ఆత్మగౌరవంతో, పోరాట పటిమతో చివరిదాకా కమ్యునిస్టుగా పెద్దన్న జీవించారని, ఆయనతో తనకున్న అనుబంధాన్ని, అనుభవాల్ని సభికుల ముందుంచారు. సిపిఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యులు కా.ప్రసాదన్న మాట్లాడుతూ.. గూడు లేని పేద ప్రజల కోసం అనేక క ఆలనీలు నిర్మించారని, శ్రామిక ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే మన కర్తవ్యమని మిగతా 3 లో...

02ATP27_02ATP27.qxd 28-01-2024 PM 10:33 Page 1



# జ్యోతుల ఉత్సవంలో వేణురెడ్డి, శాంతమ్మ

హిందూపురం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ చలివెందుల గ్రామంలో ఆదివారం జరిగిన దొండు మారెమ్మ జ్యోతుల ఉత్సవంలో హిందూపురం వైసిపి నాయకుడు వేణురెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో అమ్మవారి జ్యోతుల ఉత్సవం వైభవంగా సాగింది. ఈ కార యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయం ప్రారంభం వాయిదా

హిందూపురం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని బెంగుళూరురోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీవాల్మీకి మహర్షి ఆలయం ప్రారంభోత్సవం వాయిదా వేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాల్మీకి సంఘానికి చెందిన దేమకొత్తపల్లి అంజినప్ప, డిఇ రమేష్, బేవనహళ్లి ఆనంద్, తదితరులతో అడక్ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆలయ ప్రారంభోత్సవ తేదీని త్వరలో ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

# షర్మిల పర్యటనకు పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు

హిందూపురం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అనంతపురం పర్యటనకు వస్తున్న సందర్బంగా ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీమనోహర్ నేతృత్వంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతపురంకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బాలాజీమనోహర్ మాట్లాడుతూ వైఎస్ షర్మిల పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమావేశానికి హాజరుకావాలని కోరారు.

# జిల్లా రజక మహాసభలకు తరలిన రజకులు



బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 28 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రం నుండి అనంతపురంలో జరుగుతున్న రజక మహాసభలకు లేపాక్షి రజకులు తరలివెళ్లారు. వారికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. అందుకు అవసరమైన 15 వేల రూపాయలను కూడా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వారికి ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా మహాసభలకు బయలుదేరిన రజక సోదరులకు తెలుగుదేశం నాయకులు ప్రభాకర్‌రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. మహాసభలకు వెళుతున్న బస్సును తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడిపల్లి నాగరాజు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో భయం వెళ్లగొట్టేందుకే మోడల్ పరీక్షలు...

- నేటి విద్యార్థులే రేపటి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి... ఏఐఎస్ఎఫ్

రాయదుర్గం, జనవరి 28 ప్రభాతవార్త:



క్వశ్చన్ పేపర్ విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు...

విద్యార్థులలో భయం వెళ్లగొట్టేందుకే మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుళాయిస్వామిలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మోడల్ స్కూల్‌లో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ఆంజినేయులు అధ్యక్షతన మోడల్ పరీక్షల క్వశ్చన్ పేపర్లు విడుదలచేసి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు 10వ తరగతి విద్యార్థులు 480మంది దాగ హాజరైయారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో భయం వెళ్లగొట్టేందుకే పబ్లిక్ పరీక్షల కంటే ముందు నిర్వహించడం జరుగుతోందన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు చాలామందిలో భయం వెంటాడుతూ ఉంటుందని, ఆభయాన్ని పోగొట్టి విద్యార్థులు పరీక్షలను ఫ్రీగా రాసే విధంగా ముందస్తుగా ఇలాంటి పరీక్షలు పెట్టడం వలన విద్యార్థులలో భయం వెళ్లిపోతుందని పేర్కొన్నారు. ఇప్పుడున్న విదార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉంటుందన్నారు. ఈ సమాజాన్ని ఒక విద్యార్థి మార్చగలడు, ఈ సమాజాన్ని ఒక పుస్తకం మార్చగలదు, ఈ సమాజాన్ని ఒక టిచర్ మార్చగలడు అని గతంలో మేధావులు చాలా మంది చెప్పేవారన్నారు. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు కూడా ప్రస్తుత విధ్యాభ్యాసంలోనే చదువుతోపాటు ఈ సమాజంలో జరుగుతున్న అవినీతిని కూడా ఏదైనా తప్పులు కానీ మనం ప్రశ్నించడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక విద్యార్థులు కూడా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, నియోజకవర్గం నాయకులు శాంతిరాజు, శశి, మల్లి, మల్లికార్జున, ఏఐవైఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరానికి భారీ స్పందన

బెలుగుప్ప, జనవరి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్‌లో ఆదివారం ఆవులన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో అనంతపురం రియో ఆసుపత్రి వారు నిర్వహించిన వైద్యశిభిరానికి భారీస్పందన లభించింది. ఈ సందర్భంగా వచ్చిన రోగులకు ఉచితంగా ఇంజెక్షన్లు, మందులు అందించారు. అధిక జబ్బులు ఉన్నవారికి, దీర్ఘకాలిక రోగాలకుగాను అనంతపురం ఆసుపత్రిలో సర్జరీ చేస్తామని డాక్టర్లు ఉదయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీనేతలు మల్లికార్జున, తిప్పయ్య,రాధాకృష్ణ, మాజీ జడ్పిటిసి నారాయణస్వామి, ఎరిస్వామి, గోపాల, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య చికిత్సలు అందజేస్తున్న డాక్టర్లు

# వైసిపి పురం ఎంపి అభ్యర్థికి ఘనస్వాగతం

- పసుపు కుంకుమ చీరను అందించిన యువనాయకుడు నరేంద్ర



ఎంపి అభ్యర్థి శాంతమ్మకు స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు



ఎంపి అభ్యర్థి శాంతమ్మను కలిసిన యువనాయకులు నరేంద్ర

చిలమత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త

హిందూపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బోయ శాంతమ్మకు చిలమత్తూరులో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. తొలుత బాణసంచా పేల్చి పూలమాలలతో స్వాగతం పలికారు. చిలమత్తూరు వైసిపి కార్యాలయాన్ని సందర్శించి కార్యకర్తలతో పరిచయం చేసుకున్నారు. అక్కడి నుండి ఎంపిటిసి కవిత ఇంటికి వెళ్లారు. స్థానిక వైసిపి యువ నాయకుడు నరేంద్ర తన స్వగృహంలో శాంతమ్మకు పసుపు కుంకుమ చీరను అందచేసి గౌరవించారు. అక్కడి నుండి స్థానికనాయకుల ఇళ్లకు వెళ్లి అభివాదాలు తెలుపుతూ అక్కడి నుండి శెట్టిపల్లి వెళ్లి సర్పంచు చామంతి, ఎంపిటిసి జగన్‌ను కలిశారు. మండలంలోని వైసిపి ముఖ్యనాయకులతో ఆమె పార్టీ వ్యవహారాలపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు రాజారెడ్డి, జెడ్‌పిటిసి అనూష మామ సీనియర్ నాయకులు నాగరాజు, మద్దిపి లక్ష్మినారాయణ, దివాకర్‌రెడ్డి, షాకీర్, చౌడప్ప, డాబా నాగరాజు, శ్రీనివాసులు, హరి, మీడియా ఇన్‌చార్జ్ శంకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఆదర్శం

- గురుకుల పాఠశాలల కార్యదర్శి కృష్ణమోహన్



సమావేశంలో మాట్లాడుతున్న గురుకుల విద్యాలయాల ప్రిన్సిపల్ సెక్రటరీ

లేపాక్షి, జనవరి 28 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రతి విద్యార్థి పూర్వ విద్యార్థులకు ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల కార్యదర్శి కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని లేపాక్షి గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర భంగా మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసానికి ఇతర విద్యా సంస్థలతో పోటీ పడుతోందన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో వున్నారన్నారు. గురుకుల పాఠశాలల కార్యదర్శి



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కృష్ణమోహన్ మాట్లాడుతూ గురుకుల విద్యా సంస్థల ప్రారంభం నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. గురుకుల విద్యాలయాల్లో విద్యను అభ్యసించిన పలువురు విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేటి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ప్రిన్సిపాళ్లు నాగశ్వరరావు, రెడ్డప్పనాయుడు, శాంత లక్ష్మి, కేశవులు, పూర్వ విద్యార్థి సంఘం నాయకులు మునయ్య, రామాంజినేయులు, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రజలకు మంచి సందేశం అందివ్వాలి... బండి

డి.హీరేహాళ్, జనవరి 28 ప్రభాతవార్త:

సమాజంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమైనదని మీడియా ప్రజలకు మంచి సందేశం అందిస్తే వ్యవస్థల రక్షణ సాధ్యమవుతుందని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆ సేవాసమితి కార్యదర్శి ఎన్‌టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ఆసేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి ప్రేమ్9 క్యాంలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మీడియా ప్రజలకు అవసరమైన మంచి సమాచారం అందించి ప్రతి వ్యవస్థ పై ఆలోచనతో చేసే విధంగా పత్రికలు, చానల్లో సమాచారం అందించాలని ఈ సందర్బంగా ఆయన మీడియాకు గుర్తు చేశారు. సమాజంలో ప్రజలకు రాజకీయ పార్టీలకు మధ్య మీడియా ప్రాధాన్యత ఎంతో సంచరంచుకుందని అన్ని రంగాలందు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేది మీడియా మాత్రమేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు సిద్దలింగప్ప, మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, రఘునాయక్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, ప్రేమ్9 విలేఖరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి...

# నూతన కమిటీని అంగీకరించం

హిందూపురం, జనవరి 28 ప్రభాతవార్త

సాధుచెట్టి సంఘం నూతనంగా ఎన్నుకున్నామని చెబుతున్న కమిటీని తాము అంగీకరించమని సంబంధిత కులస్తులు పలువురు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. సంఘం హాడ్‌హక్ సభ్యులను కాదని ఈ ఎన్నిక ఏకపక్షంగా నిర్వహించుకున్నారని మంగేష్, సిటీ కేబుల్ వెంకటేష్, టిపి నాగరాజు, సుధాకర్, తదితరులు ఆరోపించారు.

# ఘనంగా రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ జయంతి



రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ జయంతి సందర్బంగా వివిధ వేశధారనలో పిల్లలు

కంబదూరు,జనవరి 28,ప్రభాతవార్త:

అగ్రేసరుడు,తెలుగు సాహిత్య కవి,విమర్శనా రీతిలో వీర మార్గదర్శకుడు రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ 131వ జయంతి వేడుకలను కంబదూరు మండల పరిధిలోని రాళ్లపల్లి స్వగ్రామంలో ఆయన కుటుంబ సభ్యుల,గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు గ్రామ పెద్దలు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి



కళశాలతో వెలుతున్న మహిళల దృశ్యం

నివాళులర్పించారు.గ్రామంలోని మహిళలు కళాశాలతో ఊరేగింపుగా వెళ్లి సాంప్రదాయపద్దంగా రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ అన్నమాచార్యుల వారి కన్ని వందల కృతలను స్వరపరిచి తెలుగు వారికి అందించిన ఘనత అనంత కృష్ణ శర్మకే దక్కుతుందన్నారు.ఒక మారుమూల గ్రామాన జన్మమించి సాహిత్య కవిగా గుర్తింపు పోందడం అనంతపురం జిల్లాకు గర్వకారణం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్యామసుందరం స్వామి,నందానంద,శ్రీనివాస్,వైస్ సర్పంచ్ శమంత్ కుమార్,యువ నాయకులు భీమేష్ తదితర గ్రామ పెద్దలు,గ్రమస్తులు పాల్గొన్నారు.

# బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

శెట్టూరు, జనవరి 28 ప్రభాతవార్త



మాజీ జడ్పిటిసి

మండల పరిధిలోని మాకొడికి గ్రామంలో సోమవారం 3:00 గంటలకు బాబు షూరిటీ-భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కావున నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నాయకత్వంలో శెట్టూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబుషూరిటీ-భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం జరుగును. కావున మండలంలోని అన్ని పంచాయితీల గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ బూత్ కన్వీనర్లు, ఏరియా కోఆర్డినేటర్స్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ప్రధాన కార్యదర్శి, తాజా, మ ఆజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపిటిసిలు, మాజీ సింగ్ విండో డైరెక్టర్లు, మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపిపిలు, పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు,సీనియర్ నాయకులు, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయి నాయకులు అందరూ బాధ్యతగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురుప్రసాద్(మాజీ మండల కన్వీనర్),పాలబండ్ల తిప్పారెడ్డి (మాజీ మండల కన్వీనర్)లు కోరారు.

# వైయస్ షర్మిల సభకు తరలిన దుర్గం కాంగ్రెస్ నాయకులు..

రాయదుర్గం, జనవరి 28 ప్రభాతవార్త:

ఆదివారం అనంతపురం నగరంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల సభకు రాయదుర్గం నుండి నియోజకవర్గం ఇన్‌చార్జీ వడ్డే చిన్నప్పయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్బంగా చిన్నప్పయ్య మాట్లాడుతూ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టంకట్టారని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు ఊరువాకిలి అనిల్ కుమార్, నాయకులు మచ్చన్న, అరుణ్‌బాష తదితరులు పాల్గొన్నారు.

**డి.హీరేహాళ్‌లో.... తరలిన కాంగ్రెస్ నాయకులు...**

జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏపిరాష్ట్ర పీసీసీ చీఫ్ షర్మిలమ్మ సమావేశంకు కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఆదివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుడు కురుబ అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సమావేశంకు వెళ్లారు. మండల పరిధిలోని హీర్ధేహాళ్, పులకుర్తి, హొసగుడ్డం, చెర్లోపల్లి తదితర గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు ఈ సమావేశంకు తరలి వెళ్లారు.

# రాయదుర్గం యువతికి భారత సేవారత్న పురస్కారం...

రాయదుర్గం, జనవరి 28 ప్రభాతవార్త:



పుస్కారం అందుకుంటున్న పి.అనుష..

రాయదుర్గం పట్టణానికి చెందిన తెలుగుదేశం నాయకుడు స్వర్గీయ పి.రామక్రిష్ణప్ప కుమార్తె పి.అనుషకు శ్రీరామ్ ఫౌండేషన్ తరుపున భారతసేవారత్న పురస్కార గౌవరం అభించింది. ఆదివారం విశాఖపట్నం తాసుబెల్లి ఫౌండేషన్ ఛైర్మెన్ శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో అనుషను పురస్కారం అందించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల వాసులకు ఆపదలు వచ్చినప్పుడు సాయం అందిస్తూ సేవ చేసినందుకు ఈ పురస్కారం అందించినట్లు ఆమె తెలిపారు. ఇక నుండి మరింత ఉన్నతసేవలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో సమాజానికి ఉపయోగపడే విధంగా సేవ చేస్తామని, సహకారం అందించిన ప్రజా ప్రతినిధులు, అధికారులకు, ప్రజా సంఘాల నాయకులకు, విద్యార్థి సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



తేనేటి విందుకు హాజరైన ఎంపిని సన్మానిస్తున్న దృశ్యం

# తేనేటి విందుకు హాజరైన ఎంపి

శెట్టూరు, జనవరి 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ ఉపాధ్యక్షులు మిద్దె సుధాకర్ గృహానికి మండల పర్యటన నిమిత్తం విచ్చేసిన ఎంపి రంగయ్య తేనేటి విందుకు ఆహ్వానించగా వారి ఆహ్వానాన్ని మన్నించి వారి గృహానికి విచ్చేసి విందును స్వీకరించారు. అనంతరం వారు ఎంపిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హాజరయ్యారు.

# చిల్లకొండాయపల్లిలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

తాడిమర్రి, జనవరి 28 ప్రభాతవార్త



మహిళలతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చిల్లకొండాయపల్లి గ్రామంలో పరిటాల శ్రీరామ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి చేరుకున్న వెంటనే మాజీ ఎంపిపి కొనెదెల రాజశేఖర్, కొనెదెల సాయిల



గజమాలతో శ్రీరామ్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఆధ్వర్యంలో శ్రీరామ్‌కి గజమాలతో స్వాగతం పలికి మంగళ హారతి ఇచ్చి హర్ష ధ్వనుల మధ్య పూలు జల్లుతూ గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు శ్రీరామ్‌కి తమ సమస్యలను విన్నవించారు. చిల్లకొండాయిపల్లి గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, గ్రామంలో ఉప్పునీరు తాగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యసాయి వాటర్ కొన్ని గంటలు మాత్రమే వస్తుండటంతో కొళాయిల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆయన రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో మీ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నారాయణస్వామి, చిన్న శివయ్య తదితరులు శ్రీరామ్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కో రారు. అనంతరం గొర్రెల కాపర్లు గొర్రెను బహుకరించారు. రైతన్న బిడ్డగా పరిటాల శ్రీరామ్ అటువైపు వెళ్తున్న కాడెద్దులను చూసి వాటిని ఆప్యాయంగా నెమరి ఎద్దులు బాగున్నాయంటూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో అడుగడుగునా ఆయనకు స్వాగతం లభించింది. అభిమానులు పూలు జల్లుతూ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కూచి రాము, మండల బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, శివంపల్లి హరినాథ్, గణేష్, దుర్గా, రమణారెడ్డి, పాపానాయుడు తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ వర్ధంతి రోజున నిరాహార దీక్ష

తాడిమర్రి, జనవరి 28 ప్రభాతవార్త



సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్

పంచాయితీ రాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, లక్ష్మి ముత్యాలరావు పిలుపు మేరకు గ్రామ స్వరాజ్య సాధన కోసం ఈ నెల 30న అనంతపురం టవర్‌క్లాక్ వద్ద నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని 73, 74 రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243-జి 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాల్లోని నిధులు, అధికరణలను స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన సర్పంచులు, ఎ ంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి జిల్లా పరిషత్ చైర్మన్‌లకు బదలాయించాలని ఆయన కోరారు. గ్రామ పంచాయితీ, మండల పరిషత్ బలోపేతానికై 16 అంశాలతో కూడిన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన చేస్తున్నామన్నారు.మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30న జరిగే ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది తెదేపానే

-సామకోటి ఆదినారాయణ



పథకాలను వివరిస్తున్న సామకోటి ఆదినారాయణ

బుక్కపట్నంరూరల్, జనవరి 28, ప్రభాతవార్త

ఆది నుండి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ యేనని శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం తెదేపా జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బుక్కపట్నం మండల పరిధిలోని జానకం పల్లి గ్రామంలో తెదేపా క్యాలెండర్లను పంపిణీ చేయడంతో పాటు బాబుష్యూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా రానున్న ఎన్నికల్లో తెదేపానుగెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను, ప్రస్తుత ప్రభుత్వం నిరంకుశ ధోరణిని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీఉపసర్పంచ్‌నారాయణస్వామి, బిసి నాయకులు చెన్నప్ప,రమణ, గంగాద్రి, జానకంపల్లి రమణ, వెంకటరాముడు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

03ATP28_03ATP28.qxd 28-01-2024 PM 11:32 Page 1



# కాయగూరల లక్ష్మీపతి చేరిక శుభపరిణామం

### - క్షేత్రస్థాయిలో టిడిపితో కలిసి పనిచేద్దాం - అనంతలో జనసేన జెండా ఎగురవేద్దాం - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 28 ప్రభాతవార్త

జనసేన పార్టీలోకి సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి చేర డం శుభపరిణామమని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన లక్ష్మీపతితో కలిసి ఆదివారం స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిసి వరుణ్ మాట్లాడారు. కాయగూరల లక్ష్మీపతి వంటి సీనియర్ నాయకులు జనసేన పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా వుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయ సాధన కోసం అందరిని కలుపుకుని పనిచేస్తామన్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో టిడిపితో కలిసి పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేస్తామన్నారు. జనసేన, టిడిపి ప్రజా ప్రభుత్వ స్థాపనకు ప్రతి ఒక్కరు సహకరించాలని వరుణ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ నిబద్ధత చిత్తశుద్ధి కలిగిన పవన్‌కళ్యాణ్ సారథ్యంలోని జనసేన పార్టీలోకి చేరడం ఎంతో ఆనందంగా వుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా జనసేన బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో అనంతపురం అర్బన్ టికెట్ జనసేన పార్టీకి కేటాయించాలని పవన్‌కళ్యాణ్ కోరారని, ఖచ్చితంగా అనంతపురంలో జనసేన పార్టీని గెలిపించుకుంటామన్నారు. అనంతరం టిసి వరుణ్ నూత నంగా పార్టీలో చేరిన లక్ష్మీపతికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమ హిళలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాయగూరల లక్ష్మీపతిని పార్టీలోకి ఆహ్వానిస్తూ ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, బాలసముద్రం ఎంపిటిసి అమర కార్తీకేయ, జిల్లా కార్యదర్శులు సంజీవరాయుడు, ఇండ్ల కిరణ్‌కుమార్, సిద్ధు, జయమ్మ, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్‌బాష, నగర కార్యదర్శులు లాల్‌స్వామి, రాజేష్‌ఖన్నా, అంజి, సంపత్, ఆకుల అశోక్, మెగా అభిమాన సీనియర్ జగదీష్, కాయగూరల లక్ష్మీప్రసాద్, నాయకులు, వీరమహిళలు అంజలి, అనసూయ, అరుణ, వర్షిత, నాయకులు ఎంపి బాలన్న (అడ్వకేట్), చిరు, రామాంజి, విజయ్‌భాస్కర్, హీద్దూ, నజీమ్, బళ్లారి అనిల్, హరి, వంశీ, శిక్ష, సాదిక్, సురేష్, విజయ్ రాయల్, నౌషాద్, ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



కాయగూరల లక్ష్మీపతిని సన్మానిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జనసేన నాయకులు టిసి వరుణ్, కాయగూరల లక్ష్మీపతి

# విద్యార్థులకు ప్రాణాయామం, యోగపై అవగాహన కల్పించాలి

### - అఖిలభారత ఆరోగ్య భారతి సహాయ సంచాలక్ డాక్టర్ మురళీ కృష్ణ

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో

ఐదు, ఆరు తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు ప్రాణాయం, యోగ వారికి నేర్పిస్తూ అవగాహన కల్పించాల్సి న అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత ఆరోగ్య భారతి సహాయ సంచాలక్ డాక్టర్ మురళీ కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కోర్ట్ రోడ్‌లోని శివకృష్ణలో ఆరోగ్య భారతి సంస్థ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత ఆరోగ్య భారతి సహాయ సంచాలక్ డాక్టర్ మురళీ కృష్ణ, జిల్లా ఆరోగ్య భారతి గౌరవాధ్యక్షులు డాక్టర్ వి.నాగేశ్వరరావు, అవని గడ్డ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ధన్వంత్రి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. సందర్భంగా సహాయ సంచాలక్ మాట్లాడుతూ.. ఆరోగ్య భారతి కార్యకర్తలు ఒక పాఠశాలను, వాకింగ్ క్లబ్ సభ్యులను, రోటరీ క్లబ్ వాళ్లతో అనుసంధానం చేసుకొని యోగా ప్రాణా యామం గురించి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఒక పాఠశాలను ఎంచుకొని అక్కడ చదువుతున్న ఐదు, ఆరు తరగతుల విద్యార్థులకు నెలకు ఒకసారి అయినా యోగా, ప్రాణాయామం వారికి నేర్పిస్తూ అవగాహన కల్పించాలన్నారు. చిన్నప్పటి నుంచి వారికి ఏకాగ్రత, మంచి ఆహారపు అలవాట్లు అందించిన వారమవు తామన్నారు. సీనియర్ సిటిజన్, విశ్రాంతి ఉద్యోగులకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారికి మనమెంతో మనోధైర్యాన్ని ఇచ్చిన వారం అవుతాం అన్నారు. ముందుగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లో అవ గాహన కల్పిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్ర మం లో రమణ బాబు, కృష్ణమూర్తి, రామకృష్ణ, కిషోర్, మల్లికార్జున, పిరమిడ్ ధ్యాన మందిరం, హరి, చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# నేడు పంట నష్ట పరిహారం కోసం తహశీల్దార్ ఆఫీస్‌ల వద్ద సిపిఎం ధర్నాలు

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 28,ప్రభాతవార్త: వర్షాభావం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని జిల్లాలోని అన్ని తహశీల్దార్ ఆఫీస్‌ల వద్ద ధర్నాలు చేయాలని సిపిఎం నిర్ణయిం చింది. గణేనాయక్ భవన్లో జరిగిన సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమివేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో ముందుగా ఇటీవల మరణించిన సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు సి.పెద్దన్న,ఇరిగేషన్ యూనియన్ నాయకులు సంజీవప్పలకు జోహార్లు అర్పిం చింది.ఈ సందర్భంగా వి.రాంభూపాల్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్,అంగన్వాడి,ఎస్ఎస్సీ శ్రీరామిరెడ్డి వాటర్ కార్మికులు చేసిన సమ్మెలకు సిపిఎం అభినందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని విబ్బందులు పెట్టినా పట్టుదలతో సమ్మెను కొనసాగించి విజయాలు సాధించిన అంగన్వాడి మహి ళలు రానున్న ప్రజా పోరాటాలకు ఆదర్శంగా నిలచారని ఆయన అన్నారు. జిల్లాలో గత ఖరీఫ్,రబీ సీజన్లలో పెద్ద ఎత్తున పంటలు నష్టపోయిన వేల కోట్ల రూపాయలు పెట్టుబడుల రూపంలో రైతులు నష్టపోయారని తెలిపారు. ఎకరాకు 50వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక రూపాల్లో ఆందోళన చేసిన తరువాత ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించిందని గుర్తు చేశారు.లక్ష 79 వేల 815 ఎకరాల్లో పంటలు నష్ట పోయినట్లు సుమారుగా 6 వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు ఆధికారులు అంచనా వేశారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు కేవలం 6 వేల చొప్పున గరిష్టంగా రెండు హెక్టార్ల వరకు మాత్రమే పంట నష్ట పరిహారాన్ని ప్రకటింయింది.జిల్లాకు ప్రక టిం చిన 251 కోట్ల రూపాయలను సంక్రాంతి పండుగ నాటికి రైతు ఖాతాలకు జయ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రైతులకు జమ కాలేదని విమర్శించారు.ఈ నెల 23 న జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి పంట నష్ట పరిహారం గురించి ఏమీ మాట్లాడక పోవడం పరిహారం చెల్లింపుపై అనుమానాలకు తావిస్తుందన్నారు.రైతులు తీవ్రమైన అప్పుల్లో కూరుకు పోయారన్నారు. వర్షాలు రాకపోవడంతో పాటు తుండభద్ర డ్యా మ్‌లో నీళ్ల అడుగంటి పోవడంతో ఈ సంవత్సరం బోర్ల కింద వ్యవ సాయం కూడా ప్రశ్నార్థకంగా మారిందని ఈ పరిస్థితులలో రైతులను అదుకోవడానికి పంట నస్‌ట పరిహారం,ఇన్సూరెన్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని అన్ని మండల కార్యాలయాల ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ధర్నాల్లో రైతులు,కూలీలు పాల్గోనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్ర కుమార్, వి.సావిత్రి,బి.శ్రీనివాసులు,జిల్లా కమిటీ సభ్యులు తరిమెల నాగరాజు, చంద్ర శేఖర్‌రెడ్డి,కృష్ణమూర్తి, భాస్కర్, రామిరెడ్డి, మస్సీల రామా ంజనేయులు, నిర్మల, వెంకట నారాయణ, ముస్కిన్,శివ శంకర్,పోతులయ్య, చెన్నారెడ్డి, నాగేంద్ర,సాకే నాగరాజు, పరమేష్, బాలకృష్ణ,ముత్తుజా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## ఎస్సీ వర్గీకరణ కోసం టిడిపి సుప్రీం కోర్టులో ఇన్ ప్లీడ్ కావాలి

### - ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ దాఖలు చేసి న పిటిషన్‌పైన ప్రస్తుతం సుప్రీం కోర్టులో విచారణ నడుస్తున్న సందర్భంగా ఈ కేసులో టిడిపి పార్టీ తరపున ఇన్ ప్లీడ్ కావాలని, తర్వాత ఎస్సీ వర్గీకరణ పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారిని కోరుతున్నాన్నారు. ఆదివారం కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గంగాధర్, జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరావు, జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, నగర ప్రధాన కార్యదర్శి కె.నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

## ప్రజ్ఞా వికాస పరీక్ష జయప్రదం చేయండి

### - ఎస్ఎఫ్ఐ నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ప్రముఖ విద్యా వేత్త ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4వ తేది జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ప్రజ్ఞ వికాసం పరీక్ష కు సంబంధించిన పో స్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా 10వ తరగతిలో ప్రతిభను బయటకు తీయడం కోసం జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పరీక్ష సమయంలో పరీక్ష భయాన్ని పోగొట్టడం కోసం పరీక్షలు బాగా రాయాలనే ఉద్దేశ్యంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వైటిసి రమేష్, సిద్దు, వంశీ, గిరి, రజిత, జిల్లా సహాయ కార్యదర్శిలు సూర్యప్రకాష్, అశోక్, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కెయు వంశీ, సోము తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

# నిరంతర ప్రజా ఆందోళన కారుడు కామ్రేడ్ పెద్దన్న



కార్యక్రమానికి హాజరైన సిపిఐ (ఎంఎల్) నేతలు

**( మొదటి పేజీ తరువాయి )** అన్నారు. ఎఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.కిషోర్ బాబు ప్రసంగిస్తూ-కమ్యునిస్టు సహాజ స్థాపన లక్ష్యంగా పని చేసిన పెద్దన్న చివరి శ్వాస వరకు తన ఆశయం కోసం లక్ష్యం పో రాడారని, త్యాగం చేశారని చెప్పారు. ఇంకా ఈ సభలో డాక్టర్ గేయానంద్ (ఎక్స్ ఎమ్మెల్సీ), తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, రంగన్న, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, చాగనూరు మల్లికార్జున రెడ్డి, అడ్వకేట్, ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర నాయకులు గణేష్ పండా, స్త్రీ విముక్తి సంఘటన ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, సిపిఐ (ఎం) నాయకులు జి.ఓబులు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమో క్రసీ నాయకులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కొగటం భాస్కర్‌రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు నారాయణస్వామి, పిడిఎస్‌ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్, తెలుగు గంగ హెచ్ఆర్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్, పెద్దన్న కుమారుడు ప్రమోద్‌కుమార్, కుమార్తె శశి తదితరులు ప్రసంగించారు. సభలో కళాకారులు కా.పెద్దన్న జీవితం, కృషిపై రాసిన పాటలు, ఎర్రజెండా పాటలు పాడారు.

# బీజేపీచే గ్రామఛలో అభియాన్‌కు కోటా శ్రీనివాస్‌పూజారిచే శ్రీకారం

బళ్లారి, జనవరి28, ప్రభాతవార్త; నగరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో గ్రామ ఛలో అభియాన్ కార్యక్ర మాన్ని రాష్ట్ర విధానపరి షత్ ప్రతిపక్ష నాయకుడు కోటా శ్రీనివాస్ పూజారి ప్రారంభించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వపు అసమర్థపాలన, కుంటుపడిన అభివృద్ధి, జనపర సంక్షేమ కార్యక్రమాలు అమలుపరచకపో వడం లాంటి అంశాలను ప్రజలకు తెలియజెప్పే ఉద్దేశ్యంతో గ్రామఛలో అభియాన్‌ను చేపట్టినట్లు కోటా శ్రీనివాస్‌పూజారి తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ నాయుడు మాట్లాడుతూ గ్రామఛలో అభియాన్‌ను ప్రతి గ్రామంలోనూ నిర్వహించి విజయవంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వపు అవినీతి, అక్రమాలు ప్రజలకు వివరించి చెప్పాలని, పార్టీ తాలూకా స్థాయి నాయకులు, ఆయా మోర్చాల, విభాగాల పదాధికారులు తప్పనిసరిగా గ్రామఛలో అభియాన్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో పార్టీ బళ్లారి విభాగం ఇన్‌చార్జి చంద్రశేఖర్ పాటిల్, మాజీ అధ్యక్షుడు జి.మురహరగౌడ, రాష్ట్ర రైతు మోర్చా ప్రధాన కార్యదర్శి గురులింగన్నగౌడ, సిరుగుప్ప మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్. సోమలింగప్ప, వీరశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లాశాఖ పదాధికారులు, సీనియర్ నాయకుడు రామలింగప్ప, జి.విరుపాక్షప్పగౌడ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



ఛలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విధానపరిషత్ ప్రతిపక్ష నాయకుడు కోటా శ్రీనివాస్ పూజారి

# .ఫ్రస్టేషన్‌లోనే చంద్రబాబు.. కోతల రాయుడు పయ్యావులకేశవ్

### - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శలు - టిడిపిని ప్రజలు విశ్వసించరు

అనంతపురం సిటీ, జనవరి 28 ప్రభాతవార్త

రానున్న అధికారంలోకి రాలేమన్న ఫ్రస్టేషన్‌తోనే చంద్రబాబునాయుడు ఉరవకొండలో రాజకీయ విమర్శలు చేశారని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో ఆదివారం ఆయన పెనుకొండ ఎమ్మెల్యే అనంతపురం పార్లమెంట్‌కన్వీనర్ మాలగుండ్ల శంకర్‌నారాయణ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్యతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం చంద్రబాబునాయుడు హంద్రీనీవా పేరిట పదేపదే శంకుస్థాపనలు చేసి జిల్లా రైతాంగాన్ని మోసం చేశారన్నారు.మరోమారు రైతులను మోసం చేసేలా ఉరవకొండలో నిర్వహించిన సమావేశంలో అసత్యాలు వల్లె వేశారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును నేనే తెచ్చానని చెప్పుకునే చంద్రబా బునాయుడు 40 టీఎంసీలు ఉన్న హంద్రీ నీవాను ఐదు టీఎంసీలకు కుదించింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు స్థాయికి దిగజారి మాట్లాడారని, చివరకు తన కుమారుడిపైన కూడా ఆరోప ణలు చేసే స్థాయికి దిగజారారన్నారు. పయ్యావుల కేశవ్ కోతల రాయుడు లాట్ మీలర్ అని విమర్శించారు. జిల్లాలో రైతులకు అన్యాయం చేసిన వారు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క పయ్యా వుల కేశవ్ అన్నారు. తన పిఏసి చైర్మన్ పదవిని అడ్డుపెట్టుకుని అధికారుల ను బెదిరిస్తూ పెద్ద ఎత్తున అవి నీతికి పాల్పడుతున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. గత టీడీపీ పాలనలో గాలి మరల పేరిట రైతు ల పొట్ట కొట్టి తక్కువధరల కు భూములను కొని పెద్ద ఎత్తున దోచుకున్న చరిత్ర పయ్యావుల కేశవ్‌ది అన్నారు. ఎన్నికల కోసం పయ్యావుల కేశవ్ రాజకీయం చేస్తే తాము ప్రజల కోసం రాజకీ యం చేస్తా మన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ది పొందిన ప్రజలంతా తమ పార్టీకి స్టార్ క్యాంపెయినర్లు అయితే అవినీతి పరులు, మధ్యం దళారులు టిడిపి స్టార్ క్యాంపెయిన్లు అని విమర్శించారు. టిడిపి వారు ఎన్ని అసత్యపు ప్రచారాలు చేసిన రాష్ట్ర ప్రజలంతా వైకాపా వైపే ఉన్నారన్నారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

## అవకాశాలను వినియోగించుకోండి

### - పి.ఎల్.ప్రకాష్‌రెడ్డి ఏడిసిఏ అధ్యక్షులు

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 28,ప్రభాతవార్త: అనంతపురం ఆర్డిటీ గ్రౌండ్ నందు జరుగుతున్న మ్యాచ్‌ల సందర్భంగా ఏడిసిఏ అధ్యక్షులు మాట్లా డుతూ ఏడిసిఏ అందించే అవకాశాలను ఆటగాళ్లు వినియోగించుకోని భాగా రాణించాలని తెలియజేశారు .ఆదివా రం మ్యాచ్‌లను అధ్యక్షులు పిఎల్ ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి కె.మధు ఆచారి, జాయింట్ సెక్రటరీ వి.భీమాలింగారెడ్డి,కోశాధికారి షబ్బీర్ అహమ్మద్,సభ్యుడు మహమ్మద్ రఫీ,కోచ్‌లు పి.శర్మాస్ వలి,ఎమ్.ఎం.డి. షోయబ్, బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఏడిసిఏ అధ్యక్షులు పి.ఎల్.ప్రకాష్‌రెడ్డి

## సీనియర్ ఏపిఎల్ యునైటెడ్ క్లబ్,అనంత రైజింగ్ స్టార్స్.జిఎన్‌జి జట్లు గెలిచాయి



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న ఏడిసిఏ అధ్యక్షులు పి.ఎల్.ప్రకాష్‌రెడ్డి



ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అందుకుంటున్న హర్ష

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 28,ప్రభాతవార్త: ఆదివారం అనంతపురం స్పోర్ట్స్ ఆకాబమీలో ఏడిసిఏ ఆర్‌డిటీ యునైటెడ్ క్లబ్ హిందూపురం,అనంత రైజింగ్ స్టార్స్,జిఎన్‌జి టీమ్‌లతో కలసి నిర్వహించిన సీనియర్ ఏపిఎల్ మ్యాచ్‌లలో విజేతలుగా నిలచారు.అనంత రైజింగ్ స్టార్ రెండవ విజయం సాదించింది. ఎ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో అనంత రైజింగ్ స్టార్ టాస్ గెలచి బ్యాటింగ్ ఎంచుకుంది.అనంతరైజింగ్ స్టార్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 157 పరుగులు చేశారు. అనంతరం పెనుకోండ స్పార్టాన్స్ 20 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేశారు.బౌలర్ హర్ష వర్ధన్ 4 వికెట్లు తీసుకు న్నాడు. అనంతరైజింగ్ స్టార్ 70 పరుగుల తేడాతో విజయం సాధించి ంది.హర్షవర్ధన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును టెన్నిస్ కోఆర్డినేటర్ విశాల్ విజయ్ కుమార్ అందజేశారు.వచ్చే వారం మ్యాచ్‌లు కొనసాగువాయి.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2, ప్రగతి పథం యూత్ అసోషి యేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 7 రోజుల స్పెషల్ క్యాంప్‌లో భాగంగా కురుగుంటలో ఉచిత మెగా వైద్యశిభిరంను నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్ర ముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గురుగు బాలాజీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం విష్ణుప్రియ, కురుగుంట ఎమ్ పిటిసి కిరణ్ కుమార్‌రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయమారుతి పాల్గొన్నారు. అదే విధంగా మధ్యాహ్నం సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఓ.ప్రణతి, ఆర్ట్స్ కళాశాల జువాలజీ లెక్చరర్ జి.ఎల్ఎన్ ప్రసాద్ పాల్గొని జెండర్ ఈక్వాలిటీ బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత జి.నందిత, వాలెంటీర్లు పాల్గొన్నారు.



వైద్య చికిత్సలు అందజేస్తున్న దృశ్యం

# బళ్లారిలో మూతబడిన ఇందిరా క్యాంటీన్లు

బళ్లారి, జనవరి28, ప్రభాతవార్త; రాష్ట్ర ప్రభుత్వపు మహత్తర యోజనగా ఉన్న ఇందిరా క్యాంటీన్‌లు బళ్లారిలో మూతబడ్డాయి. అభాగ్యుల ఆకలి తీర్చే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా క్యాంటీన్‌లు రాష్ట్రవ్యాప్తంగా ఆయా పట్టణాల్లో, నగరాల్లో ప్రారంభించింది. కేవలం రూ.10కే ఉదయం అల్పాహారం, రూ.10కి మధ్యాహ్న భోజనం, రూ.10కి రాత్రి భోజనం ఇందిరా క్యాంటీన్‌లలో లభించేది. అయితే రెండు, మూడు రోజులుగా నగరంలోని ఇందిరా క్యాంటీన్లు మూతపడడంతో నిరుపేదలకు, పాదచా రులకు అసౌకర్యం ఏర్పడింది. క్యాంటీన్లు నిర్వహించే వారికి ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో క్యాంటీన్లు బంద్ చేసినట్లు సమాచారం. క్యాంటీన్ల నిర్వహణకు నిధుల కొరత ఉన్నట్లు అధికారులకు లేఖ ద్వారా తెలిపి బంద్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అయితే దీనిని ఎవరూ పట్టించుకోకపోవడంతో నాలుగైదు రోజులుగా క్యాంటీన్లు మూతబడి ఉండడం కనిపించింది. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా నాటి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిరుపేదల ఆకలి తీర్చే ఉద్దేశ్యంతో ఇందిరా క్యాంటీన్లు ప్రారంభించారు. అప్పట్లో దీనికి మంచి స్పందన లభించింది. తిరిగి 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య రెండోసారి సీఎంగా పగ్గాలు చేపట్టి ఇందిరా క్యాంటీన్లపై దృష్టి కేంద్రీకరించారు. మరింత నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనం అందించేలా క్యాంటీన్‌లను అభివృద్ధి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సామాన్యులతో పాటు అందరూ తినగలిగేవిధంగా హోటళ్లను మరిపించే రీతిలో ఇందిరా క్యాంటీన్లలో అల్పాహారం, భోజనం ఉండాలని సూచించడంతో ప్రముఖ నగరాల్లో ఆ మేరకు ఇందిరా క్యాంటీన్లు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. అయితే బళ్లారిలో క్యాంటీన్లు మూతబడడంతో సమస్య పరిష్కారానికి అధికారులు జోక్యం చేసుకోకపోవడం సర్వత్రా చర్చనీయాంశమయ్యింది.



బళ్లారిలో మూతబడిన ఇందిరా క్యాంటీన్

# అనంతలో వైఎస్ షరిర్మల సభ సక్సెస్

### - మారిన షర్మిల ప్రసంగం

### - జగన్‌తోపాటు చంద్రబాబు, పవన్‌పై కూడా దాడి

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో

ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు హోదాలో వైఎస్. షర్మిల ఆదివారం సాయం త్రం అనంతపురం వచ్చింది. స్థానిక లలిత కళాపరిషత్‌లోని సమావేశ భవనంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులను ఉత్తేజ పరిచింది. అనంతపురం సభ ద్వారా వైఎస్ షర్మిల తన ప్రసంగంలో సీఎం జగన్‌తో పాటు టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లపై కూడా తన శైలిలో దాడి చేసినట్లు అనిపిస్తోంది. మొదట్లో షర్మిలా ప్రసంగాలు సీఎం జగన్‌నే టార్గెట్ చేసినట్లు అనిపించేవి. అనంతపురంలో జరిగిన సభలో మాట్లాడిన షర్మిల ప్రసంగాన్ని పరిశీలిస్తే రాష్ట్రంలో వైసీపీతోపాటు టిడిపి, జనసేన కూడా మెరుపు దాడి చేస్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో వైసీపీ, టిడిపి, జనసేనల నేతలకు ఉన్న సంబంధాలను ఉదాహరణలతో వివరిస్తూ ఆ పార్టీలకు ఓట్లు వేయడం ద్వారా బిజెపికి వేసినట్లు అవుతుందని వైఎస్ షర్మిలా చెబుతుండటం చర్చగా మారింది. షర్మిల ప్రసంగంలో జాతీయ రాజకీయాలు, రాష్ట్ర రాజకీయాల తోపాటు అనంతపురంజిల్లా కోసం కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ మంత్రి రఘువీరారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అనంతపురంజిల్లా పరిస్థితులను కూడా షర్మిల తన ప్రసంగంలో ప్రస్తావించడం విశేషం.డిసిసి అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్, దాదా గాంధీ తదితర నేతలు హాజరయ్యారు. అనంతపురం సభలో పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలా తన ప్రసంగం ఇలా సాగింది. అనంతపురం జిల్లా అత్యంత కరువు జిల్లా తాగడానికి మంచి నీరు కూడా రాకపోవడంతో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంతో తాగు సాగునీరు అందించారన్నారు. ఉపాధిహామీ పథకం పేదలు పని కల్పించిందన్నారు. నేడు ఆ పథకం సవ్యంగా నడుస్తోందా..? లక్షల ఎకరాల్లో నాడు వేరుశనగ పండించేవారు, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. వేరుశనగ పంటకు కాసులు పండిస్తామని నాడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చెప్పారన్నారు. నేడు క్రాప్ ఇన్సురెన్స్ లేదు. రైతులకు క్రాప్ ఇన్సురెన్స్, డ్రిప్ సబ్సిడి లేదు, రైతులకు భరోసా లేదు అని షర్మిల దుయ్యబట్టారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరువాత రఘువీరారెడ్డి మంత్రిగా అనంత కరువు జిల్లా కోసం ప్రాజెక్టు అనంత అని రూపకల్పన చేశారు. అయితే 8 వేల కోట్ల ప్రాజెక్టు అనంత కార్యక్రమం జిల్లాలో అటకెక్కింది. బిజెపి ఈ ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేసింది. ప్రాజెక్టు అనం త వచ్చింటే అనంత కరువు జిల్లాకు ఎంతో మేలు జరిగేది అని ఆమె వివరి ంచింది. కాంగ్రెస్ పాలన తరువాత టిడిపి, బిజెపి అధికారంలోకి వచ్చింది. టిడిపి, వైసీపీ, బిజెపికి బానిసలుగా మారిపోయారు. వైఎస్.రా జశేఖర్‌రెడ్డి 90 శాతం హంద్రీనీవా పనులు పూర్తి చేస్తే.. టిడిపి, వైసీపీ కనీసం మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శి ంచారు. కరువు జిల్లాను టిడిపి, వైసీపీ ఏలా ఆదుకుంటారు. వైసీపీ, టిడిపి, బిజెపికి బానిసలుగా మారరన్నారు. రాష్ట్ర ప్రజలు హక్కులు కాపాడేందుకు ప్రజల కో సం కొట్లాడెందుఎకు రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా, ఈ రాష్ట్ర పుట్టినిల్లు నాది కావ డంతో ఇక్కడికి వచ్చానన్నారు. ప్రజల కోసం ఈ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చానన్నారు. వైఎస్ఆర్ పార్టీ కష్టాల్లో ఉంటే పాదయాత్ర చేశాను, అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా మారిపోయారు. బిజెపికి బానిసలుగా మారిన పార్టీలు టిడిపి, వైసీపీలు అన్నారు. ఏపి బిజెపికి రాసిచ్చారన్నారు. బిజెపి మత తత్వ పార్టీలు అన్నారు. బిజెపి మతాలను రెచ్చగొట్టి చలికాసుకుంటుందన్నారు. ఎన్నికల సందర్భంలో అందరూ ఆలోచించాలన్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్ర భవిష్యత్తు, ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్టు వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రత్యేక హోదా వస్తుంది. టిడిపికి, వైసీపీకి, జనసేనకు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్టే అనిచెప్పారు. ఇది ప్రజలకు తెలపండన్నారు. కాంగ్రెస్ పార్టీని బలపరిచి అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రజలకు తెలపండి అని వైఎస్ షరిర్మలా కాంగ్రెస్ పార్టీలను విజ్ఞప్తి చేసింది.



మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

## బళ్లారిలో రాజ్యాంగం జాగృతి జాతా వాహన సంచారం

### - బిసిలహళ్లి, శ్రీరామ్‌పుర కాలనీ, బి.గోనాళ్ తదితర చోట్ల ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన

బళ్లారి, జనవరి28, ప్రభాతవార్త; ఈనెల 26వ తేదీన ప్రారంభమైన రాజ్యాంగం జాగృతి జాతా వాహనం నగరం లోని పలు ప్రాంతాల్లో సంచరి ంచి ంది. అంబేడ్కర్ సిద్ధాంతాలు, సామాజి కన్యాయం, రాజ్యాంగం విధులకు సం బంధించి ప్రజలకు తెలియ జెప్పే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా జాగృతి జాతాను ప్రభుత్వం ప్రారంభించిన విషయం విధిత మే. ఆదివారంనాడు జాగృతిజాతా నగరశివారులోని బిసిలహళ్లి, బి.గోనాళ్, రూపనగుడి రోడ్డు, నగరంలోని శ్రీరామ్‌పుర కాలనీ, మిల్లర్‌పేట, ఆంధ్రాళ్, బాపూజీనగర్, బండిహట్టి, ఏపీఎంసీ యార్డు, కాకర్లతోట, గుగ్గరహట్టి ప్రాంతాల్లో వాహనం సంచరిం చింది. రాజ్యాంగం ఆశయాలు, విలువల గురించి సార్వజనికుల్లో జాగృతిని కల్పించి రాజ్యాంగం ప్రాధాన్యతను వివరిస్తూ వీడియోలను సార్వజనికులకు ప్రదర్శించారు. సాంఘిక సంక్షేమశాఖకు సంబంధించిన అధికారులు జాగృతి జాతాలో పాల్గొని ప్రజలకు జాతా ఉద్దేశ్యం వివరించి చెప్పారు.



ప్రజలకు రాజ్యాంగం గురించి వివరిస్తున్నప్పటి దృశ్యం

## పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎమ్ గిరిప్రసాద్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులుగా టి.పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.తిమ్మారెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా బి.రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా టి.చంద్రశేఖర్‌రెడ్డిలను ఎన్నుకున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా పిఆర్‌టియు సమన్వయకర్త యన్.విష్ణువర్ధన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు కృషి చేస్తుందని, వెంటనే పిఆర్‌సిని ప్రకటించాలని, పెండింగ్ ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



టి.పురుషోత్తం



జి.తిమ్మారెడ్డి

04ATP28_04ATP28.qxd 28-01-2024 PM 11:07 Page 1



## జనసేన, టిడిపి కూటమితో రాష్ట్రం సస్యశామలం... మాజీ మంత్రి

కణేకల్లు, జనవరి 28 ప్రభాతవార్త:
రానున్న 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశామలంగా మారుతుందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం కణేకల్లు మండల కేంద్రంలో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంబోత్సవానికి ఆయన తోపాటు జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి మంజునాథ్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారాచంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ రాష్ట్రాన్ని అదోగతి పాలుచేసిందని, అప్పుమోపి ప్రజలను పీల్చుకు తింటోందన్నారు. ఇలాంటి పాలనను తరలిమి కొట్టాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురా వాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ప్రజల కష్టాలను తె లుసుకొని వాటిని ఎలా పరిష్కరించాలో అన్న అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబా బు నాయుడన్నా రు. ఇలాంటి వ్యక్తిని మనం ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచామన్నారు. నియోజక వర్గం ప్రజలందరూ మరోసారి తెలుగుదేశం పార్టీని ఆధరించాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడికి పట్టం కట్టాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదుశం, జనసేన పార్టీ మండల నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.


జనసేన కార్యాలయం ప్రారంబోత్సవం లో మాట్లాడు తున్న మాజీ మంత్రి కాలవ

## జటాయువు మోక్షఘాట్‌ను పరిశీలించిన లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్

### - జటాయువు ఘాట్ అభివృద్ధికి టిటిడి చైర్మన్‌తో చర్చిస్తా - లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్

వార్త ప్రభావం

లేపాక్షి, జనవరి 28 ప్రభాతవార్త
లేపాక్షి వీరభద్రస్వామి ఆలయానికి సమీపంలో వున్న జటాయువు మోక్ష ఘాట్‌ను లేపాక్షి వీరభద్రాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ రామానందన్ పరిశీలించారు. ఆదివారం వార్త దినపత్రికలో ప్రచురితమైన "జటాయువు మోక్షఘాట్‌కు మోక్షం ఎప్పుడు" అన్న కథనానికి స్పందించిన ఆలయ చైర్మన్ జటాయువు మోక్షఘాట్ పరిసరాలను పరిశీలించారు. గత నాలుగు ఐదేళ్ల క్రితం టిటిడి అభివృద్ధి నిధులతో జటాయువు మోక్షఘాట్ అభివృద్ధి పనులు ప్రారంభించారు. అయితే సంబంధిత గుత్తే దారు ఆకస్మికంగా మృతి చెందడంతో జటాయువు మోక్షఘాట్ అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఆ ప్రాంతమంతా ముళ్లపొదలతో నిండిపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జటాయువు మోక్షఘాట్ పరిసరాలను పరిశీలించి ఆ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చిస్తానన్నారు. ఆపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అనంతరం టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డితో చర్చించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జటాయువు మోక్షఘాట్‌ను పరిశీలి స్తున్న లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్

## నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం

### - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జనవరి 28 ప్రభాతవార్త
సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లో ఉదయం 9.30 గంటల నుండి ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. ప్రజలు వారి వారి సమస్యలను అర్జీల రూపంలో అందచే యా లని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.


జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

## సాధుచెట్టి సంఘం అధ్యక్షులుగా మరోసారి జెవిఎస్

### - ఉపాధ్యక్షులుగా జి.సి శ్రీధర్, భాస్కర్


నూతన కమిటీ దృశ్యం

హిందూపురం, జనవరి 28 ప్రభాతవార్త
హిందూపురం సాధుచెట్టి సంఘం అధ్యక్షురాలుగా మరోమారు సీనియర్ నాయకులు జెఇ వెంకటస్వామి (జెవిఎస్) ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక కంచి కామాక్షి కళ్యాణమండపంలో కులస్తుల సమావేశం పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. సంఘం గౌరవాధ్యక్షులు నంజుండప్ప నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా జెవిఎస్, ఉపాధ్యక్షులుగా భాస్కర్ (బాచి), జి.సి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా జి.సునీల్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా టి.వి.ఎన్ రాజు, కోశాధికారిగా లక్ష్మీప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జి.సి.రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్‌కుమార్, జె.వి.వేణుగోపాల్, సోమశేఖర్, మంజునాథ్, మునీంద్ర, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి

### - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి రూరల్, జనవరి 28, ప్రభాతవార్త
నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలే మారాయని శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం వైసిపి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్స రంక్యాలె ండర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రస్తుతం పాఠశాలలు నడుస్తున్నాయని, గోరుముద్ద, విద్యకానుక, విద్యా దీవెన, అమ్మఒడి, తదితర పథకాల వల్ల విద్యార్థులకు అనేక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తోం దన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ముందుండాలని ఆయన కోరారు. అంతే గాక గోరుముద్ద, విద్యాకానుక, విద్యాదీవెన, అమ్మ ఒడి, తదితర పథకాల వల్ల విద్యార్థులకు అనేక సదుపా యాలు ప్రభుత్వం కల్పిస్తోందని, విద్యా విధానమే పూర్తిగా మార్చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్‌టీచర్స్ అసోసియేషన్ ముందుం డాలని ఆయన కోరారు. అంతేగాక ప్రభుత్వంఅంది స్తున్న సదుపాయాలను సక్రమంగా విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాడిశెట్టి శ్రీనివాసులు, పి.వి. రమణరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఎం.ఇ.కృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

## జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

### - పార్టీలో చేరిన వారితో టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

కదిరి,
జనవరి 28 ప్రభాతవార్త
జగన్ అరాచక పాలనకు చమగీతం పాడటంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని టిడిపి కదిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని టింబర్ హమాలీ యూనియన్ సభ్యులు, 18వ వార్డుకు చెందిన మాజీ కోఆప్షన్‌సభ్యులు ఇస్మాయిల్, సతీమణి సాహిల్ వారి అనుచరులతో పెద్ద ఎత్తున టిడిపి ఇన్‌చార్జ్ కంది కుంట, వైసీపీ యువ నాయకులు పవన్ కుమార్‌రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అదోగతిపాలు చేసి ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టారని కందికుంట ధ్వజమెత్తారు. సార్వత్రిక ఎన్నికల్లో 70 రో జుల్లో రానున్నాయని ఇప్పటికే కదిరి నియోజక వర్గంలో టిడిపి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆ పార్టీలు ప్రకటించడం జరిగిందని, పార్టీకి సంబంధం లేనటువంటి వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించడంతో అసమ్మతి నాయకులంతా టిడిపిలోకి వలస బాట పట్టారన్నారు.
పార్టీలోకి వచ్చిన వారి నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగు దేశ ంపార్టీ అధికారం చేపడుతుందని టిడపిఇ ఎమ్మెల్యేలు కూడా విలువైన రాజకీయాలు చేస్తారన్నారు. నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వ మ్ము చేయకుండా పాలన చేపడుతామని నియోజకవర్గ అభిశృద్ధి కోసం భవిష్యత్తు కోసం కృషి చేస్తామన్నారు. తాను గత 20 సంవత్స రాలుగా తెలు గుదేశం పార్టీలోనే ఉంటూ ఎన్నికల్లోఓడినా గెలిచిన సొంత మనిష జలాగే ఉంటూ అన్ని విధాలా అండగా ఉంటున్నా అన్నారు. నిరుద్యోగ యువత తెలుగు దేశం పార్టీని గెలిపించుకుంటున్నామని ముందుకు వస్తున్నారని, వారి ఆశలను తెలుగుదేశ ంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేరుస్తామన్నారు. పోలవరం పూర్తి కావాలన్నా అమరావతి అభివృద్ధి చెందాలన్నా ఒక్క బాబుతోనే సాధ్యమన్నారు. వచ్చే 70 రోజుల్లో ఎన్నికలు జరుగుతున్నాయ ని, యువత, పార్టీ శ్రేణులు, సైనికుల్లా పని చేసి పార్టీ గెలుపుకోసం కృషిచే యాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫా న్, అహ్మద్ అలీ, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న కందికుంట


మాట్లాడుతున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

## నేటికీ ప్రజల హృదాయాల్లో వైఎస్ఆర్‌యే దేవుడు

కొత్తచెరువు,
జనవరి 28, ప్రభాతవార్త
స్వర్గీయ దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకొని రైతు పక్షపాతిగా నిలిచారని పుట్ట పర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కొత్తచెరువు మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో నూతనంగానిర్మించిన దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి విచ్చేశారు. ముందుగా వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు యువకులు పిల్లిగుండ్ల క్రాస్ నుండి బైరాపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, బాణా సంచా పేలుస్తూ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పేరు చెబితేనే ప్రజల గుండెలు పులకించి పోతాయ న్నారు. తన పాలనలో రైతు అభ్యున్నతి కోసం పని చేసిన మహానేత వైఎస్ఆర్ అని, ఆ మహానేత తనయుడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆయన కన్నా రెండు అడుగులుముందుకేసి ప్రజల రంజక పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక వైసిపి నాయకులతో పాటు కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి, రెడ్డప్పరెడ్డి, తి ప్పారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, గంగరాజు, సంజీవప్ప, స్థానిక వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

## బిసిలను ఇబ్బందిపెట్టిన ఏ ఒక్కరిని వదిలేది లేదు

( మొదటి పేజీ తరువాయి ) ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో పేద వర్గాలు ముఖ్యంగా బిసిలు పడుతున్న ఇబ్బందులను చూసి ఆరోజు పరిటాల రవీంద్రను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తసీఉకొచ్చారన్నారు. ఆరోజు నుంచి ఆయన చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల కోసం మరి ముఖ్యంగా బిసిలకు అండగా నిలబడ్డారన్నారు. ముఖ్యంగా బిసిలపై దాడులను అడ్డుకోవాలని వారి కోసం ఒక రక్షణ చట్టాన్ని కూడా తెలుగుదేశం పార్టీ తీసుకొస్తుందని స్పష్టం చేశారు. టిడిపి అధినతే చంద్రబాబు పర్యటనలకు వస్తున్న జనం చూస్తుంటే మన పార్టీ విజయం ఎప్పుడో ఖాయమైందని వ్యాఖ్యానించారు. రామగిరి మండలంలో తాను 6వేల పైచిలుకు మెజార్టీ వస్తుందని ఆశిస్తున్నామని మీరంతా నేటి నుంచి ఈనెల6వేల మెజార్టీకి మించి ఎలా సాధించాలన్న దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. మరోవైపు ఓటరు జాబితా పై పూర్తిగా దృష్టి పెట్టాలని ఎ క్కడైనా మన ఓట్లు లేకుండా చేశారా, ఒకే వ్యక్తికి రెండు మూడు ఓట్లు కల్పించడం, స్థానికేతరులకు ఓటర్ జాబితాలో అవకాశంకల్పించడం, దొంగ ఓట్లు వంటి అంశాల గురించి బూత్ కన్వీనర్లు, ఇతర నాయకులు పరిశీలించాలన్నారు. మరో 75 రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, అప్పటి నుంచి ప్ర జా పాలన సంక్షేమ, అభివృద్ధి పాలన అంటే ఏంటనేది చూస్తారన్నారు.




జయహో బిసి సభకు హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

## అవినీతి, కరువు కేరాఫ్ చంద్రబాబు

### - హంద్రీనీవాపై చంద్రబాబువి అసత్య ప్రచారాలు - జనం గుండెల్లో సీఎం జగన్ సుస్థిర స్థానం

అనంతపురం సిటీ, జనవరి 28 ప్రభాతవార్త
రాష్ట్రంలో అవినీతికి కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా చంద్రబాబునాయుడు నిలుస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని భవాని నగర్‌లో నిర్వహించిన ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి 56 నెలల వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అనంతపురం నగరంలో జరిగిన అభివృద్ధి అనంతపురం నగర ప్రజలకు అందించిన ఆర్థిక లబ్ధిని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకట రా మిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపా లన లో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పార్టీలు, కులాలు మతాలు అతీతంగా అర్హులందరికీ అందుతున్నాయన్నారు. అయితే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఉరవకొండ పర్యటనలో ప్రజల దృష్టిని మళ్లించేందుకై దిగజారుడు రాజకీయ విమర్శలు చేశారన్నారు. రాష్ట్రంలో అవినీతి నేత చంద్రబాబు నాయుడు మాత్రమే నని రెండు ఎకరాల నుంచి వేల కోట్లకు ఏ విధంగా ఎదిగారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. అధికారం కోసం ఏ స్థాయికైనా దిగజారుతారని విమర్శించారు. అధికారం కోసం ఎన్నికల ముం దు ఏమైనా చెబుతాడని అధికారంలోకి రాగానే వాటన్నింటినీ మరిచిపోతారని ప్రజలతా గుర్తించారన్నారు. అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు హంద్రీనీవా ద్వారా తాను తీసుకొచ్చానని చంద్రబాబునాయుడు చెప్పుకోవడం అంతకంటే దిగజారుడు తనం మరొక్కటి లేదన్నారు. హంద్రీనీవాకు 1985లో ఎన్టీఆర్ శంకుస్థాపన చేస్తే 1995లో ఇదే ఉరవకొండలో 40 టీఎంసీలకు చంద్ర బాబు నాయుడు శంకుస్థాపన చేసి తిరిగి ఐదు టీఎంసీలకు దానిని కుదిస్తూ 1999 లో శిలాఫలకం వేసిన ఖర్చులను కూడా ఇవ్వలేని పరిస్థితి చంద్రబాబుద న్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం కార్యక్ర మంలో భాగంగా 2005లో ఉరవకొండలోనే శంకుస్థాపన చేసి 2012లో హంద్రీనీవా ద్వారా కృష్ణ జలాలు అనం తపురం జిల్లాకు జీడిపల్లి వరకు తీసుకొచ్చారంటే అది మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చలవవల్ల మాత్రమే సాధ్యమైందన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ప్రతియేటా అనంతపురం జిల్లాలో కరువు నెలకొందని కరువు పేరిట కూడా రెయిన్ గన్‌లు తీసుకొచ్చి వాటిలో కూడా కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడిన ఘనుడు చంద్ర బాబు అని విమర్శించారు. టిడిపి పాలనలో మంత్రుల నుంచి ఎమ్మె ల్యేల వరకు అవినీతిలో కూరుకుపోయారని, దీనిని గుర్తించే గత ఎన్నికల్లో 23 స్థానాలకు టిడిపిని రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారన్నారు. జనం గుండె ల్లో ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల చిరస్థాయిగా నిలిచిపో తున్నారని, రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 ఎమ్మెల్యే, రెండు పార్లమెంట్ స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు బిసి రమేష్‌గౌడ్, రిలాక్స్ నాగరాజు, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి సైఫుల్లా బేగ్ ఎగ్గుల శ్రీనివాసులు, శ్రీదేవి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న తోపాటు పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.


అభివృద్ధి సంక్షేమ బ్రౌచర్లను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

## రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు మళ్లీ సీఎం కావాలి

### భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి,జనవరి 28 ప్రభాతవార్త
.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రాన్ని కాపాడగలరని, లేకుంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయితీలోని గంగంపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మినీ మేనిఫెస్టోలోని పథకాల గురించి పూర్తిగా వివరిం చారు. సూపర్‌సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించాలనే వీటిని తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా మహిళలు, నిరుద్యోగులు, యువత, రైతులను దృష్టిలో పెట్టుకొని ఈ సూపర్ సిక్స్ పథకాలు రూపొందించారని విమర్శించారు. గతంలో సీఎం జగన్ జిల్లాకు వచ్చిన సమయంలో రైతులకు ఇన్సు రెన్స్ ఇస్తామని బటన్ నొక్కివె ళ్లారని కానీ ఒకరి అకౌంట్‌లో కూడా డబ్బు పడలేద న్నారు. ఇప్పుడు కూడా ఆసరా పేరుతో ఉరవకొండలో బటన్ నొక్కి వెళ్లారని మహిళల అకౌంట్‌కు డబ్బులు రాలేదని చాలా మంది చెబుతున్నారన్నారు. ఇలాంటి మోసపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశంపార్టీకి కంచుకోట అయిన రామగిరిలో ఈ సారి భారీ మెజార్టీ రావాలని ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే కృషి చేయాలని సూచించారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత


కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

## జెసి కుటుంబానికి రెండు సీట్లు ఇస్తాడు

### - చంద్రబాబు తమను విశ్వసిస్తాడని నమ్మకం ఉంది - జెసి పవన్‌రెడ్డి కూడా ఎంపి సీటు వస్తుంది - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం జిల్లాలో జెసి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ రెండు టికెట్లు ఇస్తుందని నమ్ముతున్నా. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఈ విషయంలో జెసి కుటుంబాన్ని నముఉమతారని విశ్వసిస్తున్నాను, అనంతపురం ఎంపి సీటు జెసి పవన్‌రెడ్డికి వస్తుందని మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సి పల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. తాడిపత్రి నియో జకవర్గ పెద్దవడుగూరు మండలంలో ఆరు రోజులపాటు యువ చైతన్య బస్సు యాత్రను జేసి ప్రభాకర్‌రెడ్డి చేపట్టారు. ఆదివారం చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా పెద్దవడుగూరు మండల కేంద్రంలో ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో 6,200 ఓట్లు తమకు తక్కువ రావడంతో ఎందుకు తక్కువ వచ్చాయో తెలుసుకోవడనాఇకి తాడిపత్రి నియో జకవర్గం లోని పెద్దవడుగూరు మండ లం నుంచి యువ చైతన్య యాత్ర పేరుతో బస్సు యాత్ర చేపట్టామని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో అందరూ మాదిరి కాకుండా చంద్రబాబునాయుడు మా కుటుంబా న్ని అదరించి రెండు స్థానాలు ఇస్తారని భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏలని విధంగా తాడిపత్రిలో పార్టీ కోసం వైసీపీ ప్రభుత్వంతో పోరాడితే 85 కేసులు పెట్టారన్నారు. తాను చేపట్టిన బస్సు యాత్రలో ఎవరిని ఓట్లు వేయమని ఎవరిని అడగలేదన్నారు. వారి సమస్యలు తెలుసుకు నేందుకు బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చడానికి ప్రయత్నిస్తామన్నారు. గత ఎన్నికల్లో అనంతరం పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన జెసి పవన్‌రెడ్డికి ఎమ్మెల్యేల కంటే 35 వేల ఓట్లు ఎక్కువ వచ్చాయన్నారు. రాయ దుర్గం నియోజ కవర్గంలో ఎమ్మెల్యే కంటే 2వేలు మాత్రమే పవన్‌రెడ్డికి తక్కువ వచ్చాయ న్నారు. అనంతపురం ఎంపి స్థానంలో గతంలో ఎక్కువగా ఓసిలే ప్రాతిని ధ్యం వహించారు. మొదటి ఎంపిగా ఆంటోనీ రెడ్డిని ఆయన గుర్తు చేశారు. రెండుసార్లు కమ్మవారు ఎంపిలు గెలిచారని, ఎప్పుడు రెడ్లు ఎంపిలుగా గెలిచినట్లు ఆయన వివరించారు. జెసి దివాకర్‌రెడ్డి కూడా అనంతపురం ఎంపిగా గెలిచాడని ఆయన వివరించారు. 2019 ఎన్నికల్లో ఒకసారి అవకా శం ఇస్తామని ప్రజలు జగన్‌ను గెలిపించడం జరిగిందన్నారు. అందర్ని ఒక గాటికి కట్టేయవద్దని, జెసి కుటుంబానికి ప్రత్యేకత ఉందని, తమకు రెండు సీట్లు ఇస్తారనే నమ్మకం ఉందని ఆయన సమాధానం ఇచ్చారు. కాగా తాడి పత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలంలో జెసి ప్రభాకర్‌రెడ్డి యువ చైతన్య యాత్ర పేరుతో చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు జెసి అస్మిత్‌రెడ్డి, ఇతర మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు. ఆదివారం పెద్దవడుగూరు లో సాయిబాబా ఆలయం వద్ద నుంచి టిడిపి జనసేన నాయకులతో కలిసి సుమారు 1500 మందితో ర్యాలీ చేసి యాత్ర ముగింపు చేశారు. ఈ కార్యక్ర మంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి


ప్రజలకు అభివాదం చేస్తున్న తాడిపత్రి ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి


హాజరైన ప్రజలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు

## ఏపి ప్రజల హక్కుల కోసం పోరాడడానికి వచ్చా

( మొదటి పేజీ తరువాయి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పటికి ఆ ప్రభుత్వం భారతీయ జనాతాపార్టీ కనుసన్నల్లో నడుస్తోందన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్‌కళ్యాణ్ అని ఎద్దేవా చేశారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిన బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి గాని, టిడిపికి గాని ఓటు వేస్తే అది బిజెపికి ఓటు వేసినట్లేనన్నారు. అనంతపురం జిల్లా దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన రెండవ జిల్లాగా వుందని ఇలాంటి కరువు జిల్లాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు విస్మరించి చోద్యం చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు అనంతపురం జిల్లాపై ప్రత్యేక చొరవ చూపి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చారని ఆ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ హయాంలో 90 శాతం పూర్తి చేశారని ఆ తరువాత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన టిడిపి కానీ, వైసిపి కానీ ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అనంతపురం జిల్లా కేంద్రంగా ప్రారంభించబడినప్పటికి నేడు అదే పథకం పూర్తిస్థాయి నిర్వీర్యం చేసే దిశగా సాగుతోందన్నారు. కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో పనులు లేక ప్రజలు వలస వెళుతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం మానేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న తరుణంలో అనంతపురం జిల్లాలో 20 లక్షల ఎకరాలకుపైగా వేరుశనగ పంట వేసే వారని గుర్తు చేశారు. వేరుశనగ పంట రాణి పక్షంలో మీకు డబ్బు పంట పండిస్తామని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రుణమాఫీ ప్రకటించారని ఇన్‌ఫుట్ సబ్సిడీ పంటల బీమా అందచేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వాలు క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్‌ఫుట్ సబ్సిడీ పూర్తిగా విస్మరించాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ, వైకాపా పార్టీలు బిజెపి పార్టీకి పొత్తులుగా మారాయని విమర్శించారు. ఈ రెండు పార్టీలు రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తున్నాయని ఈ పరిస్థితిని అడ్డుకోవాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిలరెడ్డి